# విజయోస్తు

అభూత కల్పనలతో కాకుండా..
యథార్థ సంఘటనలతో.
ఒక జర్నలిస్టు మిత్రుడు రాసిన
వ్యక్తిత్వ వికాస దిక్సూచి



శ్రీనివాస్ మిర్తిపాటి

అంకితం

అమ్మా, నాన్నకు...
(శ్రీ మిత్తిపాటి అప్పారావు, సుందరమ్మ)
వాళ్లు నిండు నూరేళ్లు ఇలాగే ఆయురారోగ్యాలతో ఉండాలని
మనస్ఫూర్తిగా కోరుకుంటూ..

తొలి ముద్రణ... 2013, మార్చి
రచయిత..
మిత్తిపాటి శ్రీనివాస్ (ఎమ్మెస్), కాకినాడ..

వెల: రూ.75

ప్రతులకు...
విశాలాంధ్ర బుక్ హౌస్,
(అన్ని బ్రాంచీలు)

ప్రింటెడ్ బై...

**విజయోస్తు..**

అమ్మా, నాన్నకు..

# చిన్న మాట

ఏ మాటలు లేకుండా రాద్దామనుకున్నాను.. కానీ ముందు-చివరి మాట రాయక తప్పలేదు. ఈ పుస్తకమంతా పూర్తయ్యాక ఒకసారి తిరగేస్తే నీతిసూక్తులు చెబుతున్నట్టు అనిపించింది.. ఇంట్లో అమ్మా చెప్పి, నాన్నా చెప్పి, స్కూల్లో టీచర్లు, నేనూ అందరూ అలాగే చెబితే.. విద్యార్థులెందుకు వింటారనిపించింది. అందుకే మళ్లీ మార్చి రాశాను. కొన్ని వేలమంది విద్యార్థులకు పాఠాలు చెబుతున్న నాకు వారిని దగ్గర నుంచి గమనించే అవకాశం వచ్చింది. వారు ఆసక్తిగా చదివేందుకు..

'ఆ దేవుడు శాసించాడు..ఈ అరుణాచలం పాటిస్తాడు..'

లాంటి పంచ్ డైలాగులతో మళ్లీ రాశాను. విద్యార్థులు నిత్యం హోంవర్క్‌లు, ర్యాంకులతో కుస్తీ పడుతూ ఆ తరగతి గది నాలుగు గోడల మధ్య ఉంటారు. ఈ పోటీప్రపంచంలో వారు విజేతలుగా నిలిచేందుకు ఈ పుస్తకం దోహదపడాలని ప్రయత్నించాను. అందుకే భాష విషయంలో లోతైన భావాల జోలికి వెళ్లకుండా సబ్జెక్ట్,నాలెడ్జ్ రెంటినీ జోడిస్తూ యధార్థ సంఘటనలతో రూపొందించడం జరిగింది. ఇది ఎవరినీ ఉద్దేశించి రాసినది కాదు..ఇందులో కొన్ని వాస్తవ సంఘటనలు రాసేటప్పుడు ఊరు,వ్యక్తుల పేర్లు మార్చడం జరిగింది. ఇది ఒక్క విద్యార్థుల కోసమే కాదు. వారితో అనుబంధం ఉన్న అందరి కోసం..

ఇట్లు... ఎమ్మెస్, రచయిత



*Take Risks in your life..*
*If you win... you can lead.*
*If you loose..*
***you can guide***

*The science of yoga addresses the laws and methods which help man to grow and strength his personality. These laws indicate that behind the gross level of power.*

*-Swamy Vivekananda*

---



## కలలు కనండి.. అవి నిజం చేసుకోండి..

### అందుకు భారతదేశ చరిత్రలు చదవండి..

అత్యున్నత శిఖరాలను అధిరోహించాలంటే..కలలు కనండి..అవి నిజం చేసుకోవడానికి..ఏ జాతి ప్రజలకైనా..వారి పూర్వ చరిత్రపై సరైన అవగాహన ఉండాలి. తమ పూర్వ వీరుల సంగతులు, వారి అపూర్వ విజయాలు, వారి సాహసకృత్యాలను..తెలుసుకోవడమే కాదు..ఇంకా మన భారతదేశ జాతి పరిణామాలపై..సమగ్ర అవగాహన, స్మృతి ఉండాలి..

అబ్దుల్ కలాం.., మాజీ రాష్ట్రపతి

విజయోస్తు..



*Dear friends,*

*Though biologically children belong to parents,*
*they are the wealth of nation and society,*
*if they are bad, they mar the society..*
*if they are good, they make the society.*
*we should accept children as they are...*
*Children should grow more with humans,*
*peers and nature....less with*
*TV, MOBILES, GADGETS etc..,*
*DON'T JUDGE & DON'T SET GOALS etc.,*
*PLESE DONT OVER PROTECT THEM..*
*JUST LOVE THEM..MAKE THEM*
*LIVE IN THEIR WORLD..THEY WILL COME UP...*
*majority times they are right,*
*by and large nor way is childcentric with*
*minor deficiencies.*

*dr.ramayogaiah,addl.dir (rtd), medical and health, ap*

# *EVERY ENDING WILL BE A NEW BEGINNING*

*maths may not teach us*
*how to add JOY*
*or*
*how to substract SADNESS,*
*but it gives us atleast*
*ONE GREAT HOPE*
*That every problem has a*

**SOLUTION**

*- EMMES*

*Reasonable man adapts himself to the world. The unreasonble one persists in trying to adapt the world to himself.*

## నేపథ్యం...

నేను హడావుడిగా ఒక కార్పొరేట్ ఆసుపత్రి మెట్లు ఎక్కుతున్నాను.
లిఫ్ట్ పని చేయడం లేదు. నాలుగో ఫ్లోర్‌కి వెళ్లాలి.
ఒకటే ఆయాసం..దాహంగా ఉంది..అలాగే పై అంతస్తు చేరుకున్నాను.
నా స్నేహితుని భార్య గుండెలు పగిలేలా ఏడుస్తూ కనిపించింది.
వాళ్లకి ఇద్దరు అబ్బాయిలు.ఆ పసిమనసులకు ఏం జరిగిందో తెలియక బిక్కుబిక్కుమంటూ వచ్చీపోయేవాళ్లని చూస్తున్నారు..ఐసీయూ నుంచి అప్పుడే నా స్నేహితున్ని.. వేరే గదిలోకి మార్చుతున్నారు.
నావైపు అలా స్ట్రెచర్ పై నుంచి బేలగా చూస్తున్నాడు..
'ఏం జరిగింది?' ఆదుర్దాగా అడిగాను..
'హార్ట్ ఎటాక్ వచ్చింది అంకుల్' పెద్దబ్బాయి ఏడుస్తూ చెప్పాడు..

‘ఎలా?’ ఆందోళనగా అడిగాను..

‘బిజినెస్‌లో లాస్ వచ్చిందంట..అన్నయ్యగారూ..‘16ఏళ్లు కష్టపడి..

మెట్టు, మెట్టు పట్టుకుని పైకి వెళ్లారు..నమ్మినవాళ్లే నట్టేట ముంచేశారు’..

స్నేహితుని భార్య ఘొల్లుమంది..

తర్వాత నా మౌనాన్ని చూసి... ఆమె చెప్పసాగింది..

నిన్న సాయంత్రం వచ్చి..‘మనల్ని ముంచేశారు... లక్ష్మీ!

నిన్నూ, పిల్లల్ని రోడ్డున పడేశాను’ అంటూ కుప్పకూలిపోయారు..

‘మీరే ఎలాగైనా ఆయన్ని మనిషిని చేయాలి..’ అంటూ భోరుమంది..

ఆ ఇల్లాలి ఏడుపును ఆపడం ఎవరితరం కావడం లేదు..

...............................................................

నెమ్మదిగా అడుగులు వేశాను..మిత్రుని బెడ్ వైపు..

నేనేం మాట్లాడుతోనని ఎదురుచూస్తున్నాడు.

మందులతో తగ్గనిది..మాటలతో తగ్గుతుందా? అనిపించింది..

ఎదురుగా కూర్చున్నాను. కుశల ప్రశ్నలు వేశాను..

రెండు నిమిషాల తర్వాత..

‘ఒరేయ్! ఎందుకిలా టెన్షను పడ్డావని అడగను.. జరిగిందేదో జరిగిపోయింది.. నేను చెప్పేది విను.. ఎంత విపత్కర పరిస్థితిలోనైనా.. నాణానికి రెండువైపులూ ఉన్నట్టే.. సమస్య–పరిష్కారం రెండు వైపులా ఉంటాయి. మొదటివైపు సమస్యను నీవు చూశావు..ఆ నాణానికి రెండో వైపున ఎన్ని పరిష్కారాలున్నాయో.. నేను చెబుతాను విను..

## వజ్రం... ఎప్పటికీ వజ్రమే..

నీవు వజ్రం లాంటివాడివి.. ఒక్కసారి ఆట మొదలయ్యాక..ఎప్పుడూ క్లాక్‌వైజ్‌లోనే వెళ్లకూడదు. అప్పుడప్పుడు యాంటీ క్లాక్‌వైజ్‌లో కూడా వెళ్లాలి..అంటే కార్డ్స్ ఆడేటప్పుడు..నీకెంతకూ ముక్క రాకపోతుంటే.. రాంగ్ డిస్‌కార్డింగ్ ఆడాలి..దానివల్ల ఆట డైరెక్షన్ మారుతుంది.. లెట్ అజ్ హోప్..అంతే! నెక్స్ట్ రౌండ్‌లో నీ ముక్క రావచ్చు..లేదా ఎవరి ఆట అయినా అయిపోవచ్చు. ప్రాణం మీదకు తెచ్చుకునే కన్నా..

## ఆటను త్వరగా ముగించడం మేలు కదా!..

ఇందాక నీ భార్య చెప్పింది.. 16 ఏళ్లు కష్టపడి మెట్టుమెట్టు ఎక్కావని.. ఇప్పుడు నీవయసు.. 42 ఏళ్లు కదా!... ప్రతి మనిషి రిటైర్మంట్.. వయసు 58 అనుకుంటే.. నీకు మిగిలి ఉన్న వయసు ...ఇంకా..

## 16 ఏళ్లు..

నీ భార్య చెప్పినట్టు.. నీవిప్పుడు మెట్టుమెట్టు ఎక్కాల్సిన అవసరం లేదు.. ఎందుకంటే నీకు దారి తెలుసు..గమ్యం తెలుసు.ఎలా వెళ్లాలో తెలుసు.. ఎక్కడ క్రూరమృగాలు ఉంటాయో..ఎక్కడ నీళ్లు దొరుకుతాయో తెలుసు ఏది విషఫలమో తెలుసు.. ఏ ఫలం తింటే ఆకలి తీరుతుందో తెలుసు.. ఏ మూల విషసర్పాలుంటాయో..ఎక్కడ లోయలుంటాయో తెలుసు.. ఎక్కడ నరమాంస భక్షకులుంటారో..ఎక్కడ సాయపడే గిరిజనులుంటారో..

## అన్నీ నీకు తెలుసు...నీవు వెదికేది నిధి కోసమైతే...

## ఆ దారి నీకు మాత్రమే తెలుసు..

ఇప్పుడు నీవు ఒక పర్వతారోహకుడివి.. మిగిలిన ఈ16 ఏళ్లలో ఇలాంటి ఎన్నో ఎవరెస్టులు అధిరోహించగలవు. అక్కడ పార్టనర్స్‌తో ఉన్నప్పుడు వచ్చిన న(క)ష్టాలు..అందరూ పంచుకున్నారు. ఇక నష్టం రాదు..ఒక చిన్న కథ చెబుతాను..వాళ్లు నిన్ను ఒక తోటలో విత్తనంలా నాటారు.. అది మొక్కలా ఎదిగే క్రమంలో రోజూ నీళ్లు పెట్టి.. ఏ పురుగు రాకుండా అతి జాగ్రత్తగా చూసి..సరిగ్గా ఫలాలు అందే సమయంలో..వదిలేశారు..

## ఇప్పుడా అమృతఫలం నీ చేతిలో ఉంది..

తప్పులన్నీ అక్కడ చేశావు..ఇక్కడ మళ్లీ చేయవు. నీవక్కడ చేయలేక పోయినవి చేసేందుకు ఈ విశాల ప్రపంచంలో వచ్చిన సువర్ణావకాశం. వాళ్లు నిన్ను ఒక పదునైన కత్తిలా చేసి వదిలేశారు..ఎన్నో యుద్ధాలలో ఆరితేరిన ఆ కత్తికి చేయి ఒడుపు తెలుసు..శత్రువుని ఎలా ఎదుర్కోవాలో తెలుసు..వారి బలహీనతలు తెలుసు..నిజానికి ఆయుధాన్ని రాజుల్లాగా తమ ఒరలోనో..గోడలపై విజయ చిహ్నంగానో ఉంచుకోవాలి. అది చూసినప్పుడల్లా యుద్ధభూమిలో వీరుల తలలు తెగ నరికినప్పుడు.. ఆ కత్తికి అంటిన నెత్తుటి చుక్కలు గుర్తుకురావాలి.దాని పవర్ తెలుసుకో.. నీవెక్కడుంటే అక్కడే విజయం..చివరిగా ఒకమాట..నీవిప్పుడు..

## వదిలిన బాణానివి కావు..సిద్ధంగా ఉన్న ఒక మిసైల్‌వి.. విజయోస్తు..!

స్నేహితుని ముఖంలో చిరునవ్వు కనిపించింది.. నేను బయలుదేరాను..

విజయోస్తు..

చిన్నమాట.. క్షమించాలి.. ఇది జరిగిన సంఘటన కాదు.

ఒక మానవీయ కథనానికి..

ఒక ఉత్తేజాన్ని, ఒక ఉత్ప్రేరకాన్ని ఇంజక్ట్ చేస్తే.. వచ్చిన

ఒక అభూత కల్పన..

**అందుకే మనం ...ఆ కల్పిత గాథలు,**

**ఆ ఊహా జగత్తుల నుంచి విడివడి,**

**ఆ ఫ్లాష్‌బ్యాక్‌లను ఒక క్లిక్‌తో క్లోజ్ చేసి..**

**యథార్థ సంఘటనల్లోకి వెళదామా..!**





## నిజం చెప్పే ధైర్యం నాకుంది..
## మరి చదివే ధైర్యం మీకుందా..!

మన చుట్టూ రోజూ ఎన్నో సంగతులు మనకు తెలియకుండానే జరిగిపోతుంటాయి..ఇవన్నీ మన టైంని కిల్ చేస్తున్నాయనే సంగతి.. మనం గ్రహించం..ఒకవేళ అనుకున్నా.. అంత సీరియస్‌గా తీసుకోం.. ఎందుకంటే..అవి మన భవిష్యత్తుని ఎంత క్లిష్టం చేస్తున్నాయనే సంగతి మనకు తెలీదు.కనీసం ఊహించం.మనకు తెలియకుండానే..మన జీవితాలతో ఆడుకునే..ఎన్నో సంగతులు ఇందులో ఉన్నాయి. ఈ పుస్తకం.. ఇలా రాస్తున్నంత కాలం..నాలో ఒక చిన్న శంక పీడిస్తూనే ఉంది..
'ఎంత జాగ్రత్తగా రాసినా..విమర్శించాలనుకునే వారిని ఎవరూ ఆపలేరు..'
ఒక జర్నలిస్టుగా నాకు భయం లేదు..నేను రాయగలను..అదే నా వృత్తి..
మీరు భయపడకుండా.. నేను రాసింది..ధైర్యంగా చదవండి..
మీ జీవితంలో మార్పుకి ఇక్కడే, ఇప్పుడే శ్రీకారం చుట్టండి..

**విజయోస్తు..!**

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Vijayosthu](http://kinige.com/book/Vijayosthu)**

* * *